క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ప్రపంచ జలది నోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా జలవన రుల శాఖ ఎస్‌ఈ పీ కృష్ణమోహన్, టెక్నికల్ ఆఫీసర్స్ ఆర్ విజయకుమార్, పీ రవికుమా ర్‌ను జిల్లా ఐఆర్‌సీఎస్ కన్వీనర్ అరిగెల సాయిరామ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జలవనరుల ప్రాధాన్యతను వివ రిస్తూ అంతర్జాతీయ జలదినోత్సవ శుభాకాంక్ష లతో జ్ఞాపికలను అందజేశారు.

కుళాయి కనెక్షన్ తొలగింపు



నెల్లూరు(బారకాసు): కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశాల మేరకు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన ఆస్తి, కుళాయి పన్నుల బకాయిదారులకు సం బంధించిన కుళాయి కనెక్షన్లను మున్సిపల్ అధి కారులు శుక్రవారం తొలగించారు. పోలీస్ కాలనీలోని సిద్ది విలాస్ అపార్ట్‌మెంట్ వాసులు బకాయిలు చెల్లించకపోవడంతో మొదటి హెచ్చరికగా మంచినీటి కుళాయి కనెక్షన్‌ను తొలగించారు. బకాయిదారులు వెంటనే పన్నులను చెల్లించాలని, లేదంటే వారికి సం బంధించిన ఆస్తులను జప్తు చేస్తామని కమిష నర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

వైభవంగా గరుడసేవ



ఇందుకూరుపేట: మోహినీగా శ్రీవారు

పొదలకూరు: మండలంలోని తాటిపర్తిలో రుక్మిణీదేవి సమేత పాండురంగస్వామి 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం గరుడసేవను వైభవంగా నిర్వహించారు. ఉద యం, సాయంత్రం విశేష పూజలు నిర్వహిం చారు. రాత్రి గరుడ వాహనోత్సవాన్ని విశేషం గా నిర్వహించారు.

- ఎస్సీకాలనీలో రుక్మిణీదేవి సమేత పాండు రంగస్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభ వంగా నిర్వహించారు. విశేష పూజా కార్యక్ర మాలు జరిపారు.
- **ఇందుకూరుపేట:** స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గరుడ వాహ నసేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారికి విశేష పూజలు నిర్వహిం చారు. గరుడ సేవకు ఉభయకర్తగా జొన్నలగడ్డ మధుసూదన్‌రావు వ్యవహరించారు. ఉదయం శ్రీవారు మోహినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

క్షయపై అవగాహన సదస్సు

కోవూరు: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక డిగ్రీ కళాశాల, గుమ్మళ్లదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షయపై అవగాహన సదస్సులను శుక్రవారం నిర్వహించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కం ట్రోల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలీ పాల్గొని క్షయపై అవగాహన కల్పించారు. అకస్మాత్తుగా బరువు తగ్గడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం క్షయ లక్షణాలని తెలిపారు. ఈ లక్షణా లుంటే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గళ్ల పరీక్షలు చేసి క్షయను నిర్ధారిస్తారని తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు



ముత్తుకూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ముత్తు కూరు, కృష్ణపట్నం పంచాయతీల్లో కేం ద్రబలగాలతో కలిసి పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. అన్ని ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు. ప్రశాంత ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కృష్ణపట్నం సీఐ వెంకటరెడ్డి, ఎస్సైలు శ్రీనివాసరెడ్డి, శివనాంచారయ్య పాల్గొ న్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- నెల్లూరు సిటీ నియోజకవర్గ ఆర్వో వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రశాంతంగా, పార దర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఎన్ని కల రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. కార్పొరేషన్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సంబంధిం చిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్ని కల సిబ్బందితో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఎన్నికల ప్రచారానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున అనుమతి లేకుండా రాజకీయ పార్టీల హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఇతర మాధ్యమాల



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వికాస్‌మర్మత్

ద్వారా ప్రచారాలు నిర్వహించరాదన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీల కార్యాలయాలు ఏర్పాటు చేయరాదన్నారు. అనుమతించిన మేరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచే యడం, భయపెట్టడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం వంటి చర్య లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా బృందా లను ఏర్పాటు చేశామని, ప్రతిఒక్కరూ ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటిం చాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో లౌడ్‌స్పీకర్ల వినియోగం, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ఏర్పాటు, ఇంటింటికి ప్రచా రం, ర్యాలీల నిర్వహణ, కరపత్రాల పం పిణీ, జెండాలు, బ్యానర్ల ప్రదర్శన, వాహనాల అనుమతులు, ఎన్నికల ఖర్చుల అకౌంటింగ్ తదితర అంశాలపై పార్టీల ప్రతినిధులకు సూచనలు చేశారు. అనం తరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సందే హాలను ఆర్వో నివృత్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజ కీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు రితాంబ్ర కౌశిక్, టీడీపీ ప్రతిని ధులు హరికృష్ణ, బీజేపీ ప్రతినిధులు రాధా కృష్ణ, దినేష్, బీఎస్పీ ప్రతినిధులు, శరత్‌కు మార్, జానకీప్రసాద్, సీపీఎం ప్రతినిధులు శ్రీనివాసులు, నరసింహ, అదనపు కమిష నర్ శర్మద, ఏఆర్వోలు పీ దేవీకుమారి, పీ వెంకటరమణ, ఏఈఆర్వో వెంకటేశ్వ రరావు, టీపీఆర్వో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎస్‌ఈ విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ శాఖ సిబ్బందికి ఎన్నికల కోడ్ వర్తిస్తుంద ని, ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఏపీఎ స్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ హెచ్చ రించారు. శుక్రవారం ఆయన విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్ నుంచి జిల్లా సర్కిల్ పరిధిలోని ఈఈలు, డీఈ ఈలు, ఏఈలు, అకౌంట్స్ ఆఫీసర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీఎ స్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు, కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు జిల్లా సర్కిల్ పరిధిలోని గూడూరు డివిజన్‌లోని 434, కావలి డివిజన్‌లోని 416, కోవూరు డివి జన్‌లోని 366, నాయు డుపేట డివిజన్‌లోని 463, నెల్లూరురూరల్ డివిజన్‌లోని 509, నెల్లూరుటౌన్ డివి జన్‌లోని 298 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలి పారు. విద్యుత్ సరఫరాతో పాటు లైట్లు, ఫ్యాన్లు పనిచేస్తున్నాయా.. లేదా..అని పరిశీలించామని వివరిం చారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఈఈ శేషాద్రి బాలచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

నెల్లూరు(బారకాసు): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని 38వ డివిజన్ కార్పొ రేటర్ దాసరి అమృత కోరారు. 38 డివిజన్‌లోని టెక్కేమిట్ట, యర్రకట్ట ప్రాంతంలో శుక్రవారం ఆమె ఇంటిం టా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి కోఆర్డినే టర్ లక్ష్మీసునందతో పాటు పలువురు మహిళా నాయకులతో కలిసి ఇంటిం టికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమం త్రిని చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ కూటమి, ఎల్లో మీడియా ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని అడ్డుకోలేరన్నారు.



టెక్కేమిట్టలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ దాసరి అమృత

త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి నెల్లూరు పార్లమెంట్, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియో జకవర్గ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో యువత చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన యువతతో ఆదాల ప్రభాకర్‌రెడ్డి



కొమరపూడిలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఆదాల

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన వంది మంది యువకులు ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మినీబైపాస్‌రోడ్డులోని తన కార్యాలయంలో పార్టీ కండువాలు వేసి సాద రంగా ఆహ్వానించారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకొచ్చిన యువకులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ భవిష్యత్తులో ఎటువం టి సమస్య వచ్చినా అండగా ఉంటానని ఆదాల హామీ ఇచ్చారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మాళెం సుధీర్ కుమార్‌రెడ్డి, పార్టీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెం చలరెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీని వాస్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌ప్రెసిడెంట్ ఒట్టూరు సుధాకర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

- కొమరపూడికి చెందిన పలువురు వైఎస్సార్‌సీ పీలో శుక్రవారం చేరారు. కొమరపూడిలో పర్యటిం చిన వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్య ర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండు వాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీపీ బూడిద విజయ్‌కుమార్, కొమరపూడి నాయకులు నెట్టెం శ్రీధర్‌రెడ్డి, గట్టుపల్లి ప్రసాద్, చంద్రగిరి చిన్నయ్య, ముత్తంగి వెంకటేశ్వర్లు, సుధాకర్, వల్ల భనేని రమణమ్మ, కందమూరు ఎంపీటీసీ శ్రీనివా సులురెడ్డి పాల్గొన్నారు.

రేపు శంకరమఠంలో చండీహోమం

నెల్లూరు(బృందావనం): పౌర్ణమిని పురస్కరించుకుని మూలాపేటలోని శంకర మఠం ప్రాంగణంలోని కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం 9 గంటలకు చండీ హోమం నిర్వహించనున్నట్లు ఆ మఠం నిర్వాహకులు కొర్రపాటి నందకిషోర్, ఉషాకుమారి దంపతులు శుక్ర వారం తెలిపారు. చండీ హోమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

పోషణ పక్వాడ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఐసీడీఎస్ నెల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని రంగనా యకులపేట సెక్టార్‌లోని సీఆర్పీడొంక, కోటమిట్ట సెక్టార్‌లోని మన్సూర్‌నగర్ అంగ న్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ అన్నపూర్ణ, సూపర్‌వైజర్లు, విజయలక్ష్మి, కవిత పాల్గొని గర్భిణులు, బాలిం తలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని సీజీరోడ్డు 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని డీఎస్సార్‌నగర్ విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్న కార ణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలు గునని నెల్లూరుటౌన్ ఈఈ సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మంగళది బ్బ, బృందావనం, డీఎస్సార్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం



నెల్లూరు (టౌన్): నెల్లూరు రూరల్ పరి ధిలోని కొండ్లపూ డిలో డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మెడికవర్ ఆస్పత్రి వైద్యులు రోగులకు వైద్య పరీ క్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే వాసన్ ఐ కేర్ వైద్యులు కం టి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గిరి మాట్లా డుతూ విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఉమామహేశ్వరి, దివ్య, ప్రియాంక, నారా యణరెడ్డి, పీఆర్వో జోజి, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ

- కమిషనర్ వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ అవకాశాన్ని బకాయిదా రులు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్ కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగం ఆధ్వర్యం లో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉన్న ఆస్తి పన్ను బకాయిలను ఈ నెలాఖరులోగా ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి పన్నుపై వడ్డీ యథావిధిగా ఉంటుందన్నారు. నగర ప్రజలకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసు కునేలా చూడాలని అడ్మిన్ కార్యదర్శులను ఆదేశిం చారు. రెవెన్యూ సిబ్బంది, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు సమన్వయంతో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. మొండిబకాయిదారు లకు నోటీసులు జారీ చేసి ఆస్తులను జప్తు చేయాలని ఆదేశించారు. భారీ మొత్తంలో బకా



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్‌మర్మత్

యిల ఉన్న వారి వివరాలను తెలియజేస్తే తానే ప్రత్యక్షంగా వచ్చి వసూలు చేస్తానని స్పష్టం చేశారు. తాగునీటి కుళాయిలు, డ్రైనేజీ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అమెనిటీస్ కార్యదర్శులకు సూచించారు. కుళాయి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి కనె క్షన్లు తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ సంతోష్‌కు మార్, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సమ్మద్, రాజేశ్వరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కృష్ణంరాజు, కృష్ణకి షోర్, కృపాకర్, శ్రీనివాసులు, పెంచలయ్య, రవి, పద్మ, అజయ్, సునీల్, చినబాబు పాల్గొన్నారు.

సామాజిక అసమానతలను రూపుమాపేందుకు కృషి



నెల్లూరు(బృందావనం): సామాజిక అసమానత లను రూపుమాపేం దుకు సామాజిక సమ రసత వేదిక, ఎస్సీ, ఎస్టీ హక్కుల వేదిక, సమరసత సేవా ఫౌండేషన్, సంచార జాతుల ఐక్యవేదికలు కృషి చేస్తు న్నాయని ఎస్సీ, ఎస్టీ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పూడి రవి తెలిపారు. రమేష్‌రెడ్డినగర్‌లోని సామాజిక సమరసత వేదిక జిల్లా కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పలువురు దళిత నేతలు పాల్గొనడం సంతోషకరమన్నారు. మూలాపే టలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలోకి దళితుల ప్రవేశానికి అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి ఎనలేనిదని ప్రస్తావించారు. దేశంలో అంట రానితనం దురాచారాన్ని తొలగించేందుకు బాబాసాహెబ్ అంబేడ్కర్, హెగ్డేవార్, సంత్ రవిదాస్, జ్యోతిరావు పూలే, గాడ్గే బాబా, రమణమహర్షి, బాబు జగ్జీవన్‌రామ్ కృషి మరువలేనిదన్నారు. వారి బాటలో నేటి యువత నడిచి సమసమాజ స్థాపనలో తమ వంతు భూమిక పోషించాలన్నారు. ఈ నెల 28న నెల్లూరులోని సమరసత సేవా ఫౌండేషన్ కార్యాలయంలో సద్గురు శ్రీమలయాళస్వామి జయంతిని సాయంత్రం 6గంటలకు నిర్వ హించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక సమాచార బులిటెన్‌ను ఆవిష్కరించారు. ఎస్సీ,ఎస్టీ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు మద్దు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం, మహిళా ప్రముఖ్ జయప్రద, జిల్లా ప్రచారప్రముఖ్ జయప్రకాష్, న్యాయ సలహాదారు దాసరి రాజేంద్ర, జిల్లా కార్యదర్శి గోళ్ల కేశవులు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద చెత్తబుట్టలు తప్పనిసరి

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్ పరిధిలోని వ్యాపార సంస్థలు, వాణిజ్య కేంద్రాలు, దుకా ణాలతో పాటు రోడ్డు మార్జిన్ వ్యాపారులు చెత్తబు ట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మున్సి పల్ హెల్త్‌ఆఫీసర్ వెంకటరమణ సూచించారు. నగరంలోని సంతపేట, హరనాథపురం, బాలాజీ నగర్, రాంజీనగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల నిర్వాహకులకు సూచ నలు చేశారు. దుకాణాల వద్ద చెత్త బుట్టలను ఏర్పాటు చేసి కొనుగోలుదారులు వాటిని వినియో గించేలా చూడాలన్నారు. చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడే వ్యర్థాలను అందజేయాలని, బహి రంగ ప్రదేశాల్లో చెత్తను పడేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. నగరంలోని రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు తరలిస్తు న్నామని తెలిపారు. రోడ్లపైకి పశువులను వదిలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను దృష్టిలో ఉంచుకుని



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంహెచ్‌ఓ

నగరంలోని అన్ని మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం 22వ డివిజన్ బ్యాంక్ కాలనీలో శానిటే షన్ సూపర్‌వైజర్ శేషయ్య ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. నిషేధిత ప్లాసిక్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులకు జరిమానాలు విధిం చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వై జర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యద ర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

●చిట్టి చేతులు..పెద్ద మనస్సు



ప్రతిరోజూ చిన్నారులను పాఠశాలకు తీసుకెళ్లే రిక్షా మొరాయించింది. రిక్షాను నడిపే తాత ఎంత ప్రయత్నించినా కదలకపోవడంతో ఇద్దరు చిన్నారులు పెద్ద మనస్సుతో కిందకు దిగి సాయం చేశారు. ఈ దృశ్యం నగరంలోని మూలాపేట ప్రాంతంలో శుక్రవారం కనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు



●పచ్చతోరణం

నగరంలోని మైపాడు రోడ్డును పచ్చదనంతో నింపుతున్నారు. ఇటీవల మైపాడు రోడ్డును నాలుగులేన్లుగా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేశారు. ఈ డివైడర్ల మధ్య లో ఆహ్లాదకరంగా ఉండేలా పూలమొక్కలను నాటుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు